శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ



**నెల్లూరు క్రైమ్,మార్చి13,ప్రభాతవార్త** సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాతంగా ముగిసాయని ఎస్పీ విజయరావు చెప్పారు.ఎన్నికలు జరిగిన పోలింగ్ కేంద్రాల్లో ఆయన పలు ప్రాంతాలకు వెళ్లి పరిశీలించారు.నెల్లూరులోని డికెడబ్ల్యూ కళాశాల,కావలి,మండల కేంద్రమైన గుడ్లూరు పోలింగ్ కేంద్రాలను స్వయంగా వెళ్లి పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ స్టేషన్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగలేదన్నారు.పోలింగ్ కంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు.పోలింగ్ కేంద్రాల్లో డిఎస్పీ స్థాయి అధికారులను నియమించామన్నారు.ప్రజలు తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకున్నట్లు వెల్లడించారు.

## బోగోలు మండలంలో పోలింగ్ ప్రశాంతం



**బిట్రగుంట, మార్చి 13 ప్రభాతవార్త** బోగోలు మండలంలో సోమవారం నిర్వహించిన ఎమ్మెల్సీ పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. మండలంలోని విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో వేర్వేరుగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంలో మండలంలో 1409 పట్టభద్రులకు గాను 962 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 68.32 శాతం నమోదైంది. ఉపాధ్యాయ ఓటర్లకు సంబంధించి మొత్తం 46 మంది ఓటర్లకు గాను 42 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 91.3 శాతం నమోదైంది. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళి, భద్రతా ఏర్పాట్లను నెల్లూరు అడిషినల్ క్రైమ్ ఎస్పీ ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేయగా కావలి డిఎస్పీ వెంకట రమణ ఆధ్వర్యంలో బిట్రగుంట ఇన్‌చార్జ్ ఎస్ఐ ఆదిలక్ష్మి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఇన్‌చార్జ్ ఎంపిడివో శ్రీదేవి పోలింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్ధి కుట్టుబోయిన బ్రహ్మానందం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ విద్యావంతులు, ఉపాధ్యాయుల సమస్యల్ని శాసనమండలిలో గళం వినిపించే సమర్ధవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల బిజెపి అధ్యక్షులు పసుపులేటి వెంకటేశ్వర్లు తదితర నేతలు వున్నారు.

## విద్యుత్‌షాకుతో వ్యక్తి మృతి.. ఇద్దరికి తీవ్ర గాయాలు



**బుచ్చి మార్చి 13 ప్రబాతవార్త** పొలంలో మోటార్ బిగిస్తుండగా విద్యుత్ షాక్ తగలి ఒకరు మృతి చెందగా ఇద్దరు గాయపడ్డ సంఘటన బుచ్చిరెడ్డిపాళెంలో జరిగింది. హరివిల్లు లేవుట్‌లోని దొడ్ల హరీష్‌రెడ్డి పొలంలో బోరు వేసి మోటార్ బిగిస్తున్న క్రమంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. సంగం మండలం తరుణవాయి గ్రామానికి చెందిన హరీష్,రేబాల గ్రామానికి చెందిన పూర్ణ,శివకుమార్‌కు 11 కెవి వైరు తగలింది. హరీష్ అక్కడిక్కడే మృతి చెందాడు. పూర్ణా,శివకుమార్‌లకు తీవ్రగాయాలు కాగా వారిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ



**కావలి, మార్చి 13 ప్రభాతవార్త** ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కావలి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్ని జిల్లా ఎస్పీ విజయరావు పరిశీలించారు. పోలీస్ అధికారులకు పలు సూచనలు అందజేశారు. ఎస్బీ పోలీసులతో ఎస్పీ ముచ్చటించారు. కావలి నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాల వద్ద వున్న పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తూ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎస్పీ వెంట ఎఎస్పీ ప్రసాద్, కావలి డిఎస్పీ వెంకట రమణ, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్



**వెంకటాచలం మార్చి 13 ప్రభాతవార్త** పట్టుబద్రుల ఉపాధ్యాయలు ఎన్నికలు వెంకటాచలం కేంద్రములో ప్రశాంతగా జరిగాయి. మండలంలో మెత్తం 1528 పట్టుబద్రులు ఓట్లు ఉన్నాయి.ఉదయం నుంచి అదిక సంఖ్యలో వెంకటాచలం పోలింగ్ కేంద్రానికి ఓటర్లు చేరుకోని తమ ఓటు హక్కును వినిమోగించుకున్నారు.ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా వెంకటాచలం సిఐ గంగాదర్ ఎస్ఐ అయప్ప అద్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.పోలింగ్ కేంద్రము 154,ఎ,785,ఓట్లు ఉండగా పురుషులు 399, మహిళలు 198,మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు 188 మంది ఓటు హక్కును వినియోగించుకోలేదు.154 పోలింగ్ కేంద్రములో 743 మంది పట్టుబద్రలు ఉండగా పురషులు 347,మహిళలు 204, ఓటు హక్కును వినియోగించుకున్నారు.192 మంది ఓటు హక్కును వినియోగించుకోలేదు..మెత్తం 1528,మందికి గాను 1148 మంది ఓటింగ్‌లో పాల్గోన్నారు.

**ఉపాద్యాయలు ఓటింగ్ 91 శాతం**

ఉపాద్యాయలు ఎమ్మెల్సికి మెత్తం 91 మందికి గాను 83 మంది ఓటు హక్కును వినిమోగించుకున్నారు. 8మంది ఓటు హక్కును వినియోగించుకోలేదు.మెత్తం మీద వెంకటాచలంలో ఎమ్మెల్సి ఎన్నికల ఓటింగ్ ప్రశాంతంగా నిర్వహించారు.ఎన్నికల కేంద్రాన్ని అడిషనల్ ఎస్పీ,అడ్మిన్ ,హిమావతి పోలింగ్ సరళని పరిశీలించారు.

## పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించిన కమీషనర్



**నెల్లూరు కార్పొరేషన్,మార్చి13,ప్రభాతవార్త** నగరవ్యాప్తంగా సోమవారం జరిగిన శాసనమండలి ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియను ఎన్నికల ప్రత్యేక అధికారి,కమీషనర్ డి.హరిత పరిశీలించారు.

స్థానిక ఆర్డీవో కార్యాలయంలో లైజనింగ్ అధికారులతో ఎన్నికల సరలిని సమీక్షించారు.ప్రతి 2గంటలకు ఒకసారి పోలింగ్ శాతం నివేదికలను తెప్పించుకుని ఎన్నికల అధికారులకు పంపించారు.

## అద్దాల అలంకారంలో రౌత్ర అంకమ్మ



**సంగం మార్చి 13 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని వడ్డిపాళెంలో శ్రీరౌద్ర అంకమ్మ జాతర ఉత్సవాలల్లో భాగంగా అమ్మవారిని అత్యంత సుందరంగా అద్దాలతో అలంకరించారు.పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారిని అత్యంత సుందరంగా రఘుస్వామి అలంకరించారు.

# జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

**నెల్లూరు అర్బన్,కందుకూరు,మార్చి13,ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలో జరిగిన శాసనమండలి ఎన్నికలు ప్రశాతంగా ముగిశాయి.స్వల్ప సంఘటనలు మినహా ఎన్నికల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు.జిల్లా వ్యాప్తంగా 1,07,635మంది పట్టుభద్రుల ఓటర్లు ఉన్నారు.వారిలో 68శాతం పైగా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఇందులో ఉపాధ్యాయులు ఓట్లు 8,165ఉండగా 7,215 మంది తన ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది .జిల్లాలోని కావలి,కందుకూరు, నెల్లూరు,ఉదయగిరి,కోవూరు,ఆత్మకూరు,సర్వేపల్లి,నెల్లూరు రూరల్ నియోజకవర్గాల్లో విద్యావంతులు పోలింగ్ కేంద్రాల వద్దకు భారీగా చేరుకున్నారు.ఉదయం 8గంటలకే ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు వేసేందుకు బారులుతీరారు.అధికారులు పెద్దఎత్తున ఎన్నికల ప్రక్రియకు ఏర్పాట్లు చేశారు. 169పోలింగ్ కేంద్రాలను ఓటర్ల కోసం ఏర్పాటు చేయడం జరిగింది. 37మండల కేంద్రాల్లో ఈ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. వృద్ధులు, మహిళలు, యువత,ఉద్యోగులు,ఉపాధ్యాయులు స్వేచ ్ఛగా ఓటు వేశారు.జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు





88శాతం మేర ఎన్నికల్లో పాల్గొన్నారు.సాయంత్రం 4గంటలకు పోలింగ్‌ముగిసినా చాలాచోట్ల 5:30వరకు సమయంలోపే వచ్చిన వారు బారులు తీరి తమ ఓటుహక్కును వినియోగించుకోవడం జరిగింది.జిల్లా కేంద్రం నెల్లూరులో ఒక పోలింగ్ స్టేషన్ వద్ద టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, బీదా రవిచంద్రలను పోలీసులు అడ్డుకోవడం జరిగింది.అది మినహా జిల్లాలో ఎక్కడా ఉద్రుక్తత చోటుచేసుకోలేదు.కావలిపట్టణంలో టిడిపి,వైసిపి నేతల మధ్య స్వల్ప వివాదం జరిగింది.ఇక మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు,కెవిఎన్ కిరణ్మయి దంపతులు డికెడబ్ల్యూ కళాశాలలో క్యూలో నిలుచుని ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఎస్పీ విజయరావు, స్థానిక ఎమ్మెల్యేలు,ఇతర ప్రజాప్రతినిధులు ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ కే ంద్రాలకు వెళ్లి తమ ఓటును వేశారు.జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు పోలింగ్ ప్రక్రియను వీడియో ద్వారా పర్యవేక్షించారు.ఎస్పీ విజయరావు గుడ్లూరు,కావలి తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లి ఎన్నికలు పర్యవేక్షించారు.సాయంత్ర 6 తర్వాత అన్ని మండలకేంద్రాల్లో ఉన్న బ్యాలెట్ బాక్స్‌లను చిత్తూరు జిల్లా పోతలపట్టు వద్ద ఉన్న ఇంజనీరింగ్ కళాశాల కౌటింగ్ కేంద్రానికి తీసుకుని వెల్లడం జరిగింది.రెవెన్యూ డివిజన్ అధికారులు, ఆయా మండల తహశీల్దార్లు, మున్సిపల్ అధికారులు, పోలింగ్ సిబ్బంది పోలీసుల పర్యవేక్షణలో కౌటింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్‌లను తీసుకుని వెళ్లారు.





# వైసిపి, టిడిపి బలగాల తోపులాట....తీవ్ర ఉద్రిక్తత





**కావలి, మార్చి 13 ప్రభాతవార్త** పోలింగ్ చివరి క్షణంలో ఉన్నపళంగా వైసిపి, టిడిపి నేతల బలగాల మధ్య చోటుచేసుకున్న నినాదాలు తోపులాటకు, ఉద్రిక్తతకు దారితీసింది. ఏ నిమిషంలో ఎటువంటి ఉపద్రవం చవిచూడాల్సి వస్తుందోనన్న భయానక వాతావరణం చోటుచేసుకుంది. దాదాపు గంట పాటు పోలీస్ భారీ బందోబస్తు మధ్య విమర్శనాస్త్రాల్ని ఇరువర్గాలు సంధించుకోవడంతో గందరగోళం నెలకొనింది. ఈ సంఘటన సోమవారం సాయంత్రం 5 గంటల సమీపంలో కావలి జిల్లా పరిషత్ బాలికల పాఠశాల పోలింగ్ కేంద్రాల సమీపంలో గాలి గంగమ్మ ఆలయం వద్ద జరిగింది. ఒక వైపు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి,వైసిపి నేతలు, మరో వైపు ఎదురుగా తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, టిడిపి నేతలు మోహరించారు. ఇరువర్గాల మధ్యలో పోలీస్ నిలబడింది. పోలీసులు ఈ రెండు పార్టీల క్యాడర్‌ను నెట్టడంలోనే సరిపోయింది. ఏ మాత్రం పోలీసులు ఒక్క నిమిషం ఏమరుపాటు వహిస్తే ఎన్నో తలకాయలు పగిలిపోయేవి. ఒక వైపు ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి అధికారులకు ముందు టిడిపి వారిని పంపండి మాకు చెబితే ఎలా అని ఆయన పోలీసులను ప్రశ్నించారు. అధికార పార్టీ నేతలకు ధీటుగా ఎమ్మెల్యే వున్నప్పటికీ మాలేపాటి నాయకత్వంలో టిడిపి నేతలు వెనక్కి తగ్గకుండా ఎదుర్కోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. పోలీసులకు అగ్నిపరీక్షగా మారింది. కావలి డిఎస్పీ వెంకట రమణ ఎంతో చాకచక్యంగా రెండు పార్టీల క్యాడర్‌కు హెచ్చరికలు చేస్తూ పోలీసుల చేత నెట్టివేయించారు. దాడులు చేసుకోకుండా అడ్డుకట్టవేశారు.

**అసలు జరిగిందేమిటి...** ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వైసిపి నాయకులు, కార్యకర్తలతో అల్లూరుకు వెళ్లి మళ్లీ కావలి పోలింగ్ కేంద్రానికి వచ్చారు. పోలింగ్ కేంద్రం సమీపంలో వున్న గాలి గంగమ్మ ఆలయం వద్ద వున్న టిడిపి నేతల్ని ఎమ్మెల్యే పలకరిస్తున్న సమయంలో వైసిపిలో ఇద్దరు వ్యక్తులు జై జగన్ అంటూ నినాదాలు చేశారు. వెంటనే అక్కడ వున్న టిడిపి నేతలు జోహార్ ఎన్టీఆర్..జై చంద్రబాబు అంటూ పోటీగా నినాదాలు చేశారు. దీంతో గలాటా మొదలైంది. ఈ విషయం తెలుసుకున్న టిడిపి నేత మాలేపాటి టిడిపి నేతలతో, కార్యకర్తలతో ఆఘమేఘాలపై సంఘటన ప్రదేశానికి తరలివచ్చారు. ఇరు పార్టీల కార్యకర్తలు విమర్శలతో రెచ్చిపోయారు. అధికార పార్టీ ఆగడాలకు ఏ మాత్రం తగ్గేది లేదంటూ ఎటువంటి ఉపద్రవాలైనా ఎదుర్కొంటామంటూ టిడిపి నేతలు, కార్యకర్తలు మాలేపాటి సమక్షంలో వీరంగం చేశారు. దీంతో గంట పాటు తీవ్ర ఉద్రిక్తత నెలకొనింది. కావలి ఒక్కసారిగా ఉలిక్కిపడింది.

**సందట్లో సడేమియా...**

రెండు పార్టీల నేతల గలాబాలో డూప్లికేట్ ఓటర్లు సందట్లో సడేమియా అన్నట్లు దొంగ ఓట్లు వేస్తారేమో చూడండి అంటూ ఓ టిడిపి నేత ఎస్పీ ప్రాధేయపడటం కొసమెరుపు.

## శాసన సభలో మంత్రి కాకాణికి కీలక బాధ్యతలు



**వెంకటాచలం మార్చి 13 ప్రభాతవార్త** శాసన సభ సమావేశాలలో ముఖ్యమంత్రి అధీనంలో ఉన్నా శాఖలకు సంబందించిన బిల్లులు ప్రవేశపెట్టేందుకు,చర్చిందుకు శాసన సభ్యులకు సమాదానాలు చెప్పేందుకు మొదలకు కార్యక్రమాలు కోసం మంత్రులకు కేటాయించడం అనవాయితీ,అందులో భాగంగా శాసన సభ బడ్జెట్ సమావేశాలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వద్ద ఉన్న అతి కీలకమైన సాదారణ పరిపాలన శాఖ బాద్యతలు మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అప్ప చెబుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.కాకాణికి కీలక భాద్యతలు ఇవ్వడంతో సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రజలు వైసిపి నాయకులు ప్రత్యేక అబినందనలు తెలిపి పూలమాలలతో ఘనంగా సన్మానించి సత్కరించారు.

# గెలుపు జోస్యంకాదు..వాస్తవం: మంత్రి కాకాణి



**పొదలకూరు మార్చి 13 ప్రభాతవార్త** తూర్పురాయలసీమ పట్టభద్రుల ఉపాద్యాయుల ఎంఎల్‌సి ఎన్నికలలో తమ వైసిపి పార్టీ అభ్యర్డులిద్దరు గెలవడం ఖాయమని జోస్యంకాదని...వాస్తవం అని రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.పొదలకూరు పట్టణంలోని బిఎన్‌ఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో సోమవారం ఆయన పట్టభద్రుల ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఉదయం 10.30 నిమిషాలకు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న మంత్రి 155 వ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. అనంతరం మాట్లాడుతు పోలింగ్ సరళిని పరిశీలిస్తు తాను చెప్పేది జోస్యం కాదని జరగబోయే కౌంటింగ్‌లో వాస్తవంగా నిఘతీలుతుందని అన్నారు. ఎవ్వరు ఎన్ని కుట్రలు,కుతంత్రాలు పన్నినా ఎన్ని ఒప్పందాలు కుదుర్చుకునా న్,మరెన్నె లావాదేవిలు జరుపుకున్నా ఎంఎల్‌సి అభ్యర్డుల వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ బలపరిచనవారే గెలివడం ఖాయమన్నారు. పట్టభ ద్రుల ఉపాధ్యాయ నియోజకవర్గాలకు సంబంధించి గతంలో తమ పార్టీ ఎప్పుడు పోటీ చేయలేదని మొట్టమొదటి సారిగా ఈ ఎన్నికలలో నిలవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు.సిఎం జగన్ ఆశీస్సులతో రాయలసీమ పట్టభద్రుల అభ్యర్డిగా పేర్నాటి శా ్యం ప్రసాద్‌రెడ్డి,ఉపాధ్యాయుల అభ్యర్డిగా పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి బరిలో ఉన్నారని తెలిపారు.ప్రజలందరు ఏ విదంగా జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వం కోరుకుంటున్నారు.అలాగే పట్టభద్రులు ఉపాద్యాయులు కూడా జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని కోరకుటుంటున్నారని స్పష్టంగా అర్దమౌతుందని అన్నారు.ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడి ్డ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు ఏ విధంగా ఆకర్షితులౌతున్నారో అలాగే పట్టభద్రులు,ఉపాధ్యాయులు ప్రభుత్వానికి అండగా నిలవాలని జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని చెప్పారు.తప్పనిసరిగి ఈ రెండు స్దానాలలో తమ అభ్యర్డులు విజయం సాధిస్తారని దీమా వ ్యక్తం చేశారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఓటింగ్



**వింజమూరు, మార్చి13(ప్రభాతవార్త):** వింజమూరు బాలుర ఉన్నతపాఠశాలలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. పట్టభద్రుల పోలింగ్‌శాతం 67.86కాగా, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ శాతం 97.01గా నమోదైనట్లు రిటర్నింగ్ అధికారులు తెలిపారు. 1584మంది పట్టభద్రులు కాగా 1075మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఓటర్లు 134మంది కాగా 130మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉదయం 8గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4గంటలకు ముగిసింది. పోలింగ్ కేంద్రాల వద్ద కలిగిరి సిఐ సాంబశివరావ్, ఎస్ఐ జంపానికుమార్‌లు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. విధుల్లో సిబ్బందిని అప్రమత్తం చేస్తూ పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు పోలింగ్ సరళిని పరిశీలిస్తూ సిబ్బందికి పలు సూచనలు , సలహాలు అందజేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో మానవత్వం చాటుకున్న పోలీసులు



**వింజమూరు, మార్చి 13 (ప్రభాతవార్త):** వింజమూరులో సోమవారం జరిగిన తూర్పురాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు తమదైన శైలిలో మానవత్వం చాటి ప్రజలచే 'సెబాష్ పోలీస్' అని మన్ననలు పొందారు. వింజమూరు బాలుర ఉన్నతపాఠశాలలో మూడు పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు, ఏజెంట్లు ఓటరు గుర్తింపు కార్డులను పరిశీలించి ఓటుకు అనుమతించారు. సంబంధిత అధికారులు, ఏజెంట్లు, ఓటర్లు మినహామిగిన వారికి ఎవరికీ అనుమతి లేని విషయం తెలిసిందే. ఈ తరుణంలో ఓటు వేసేందుకు వచ్చిన నడవలేని స్థితిలో ఉన్న ఓటరును పోలీసులు గుర్తించి క్షణం ఆలోచించకుండా అక్కడే విధులు నిర్వహిస్తున్న హోంగార్డు దేగా మాధవరావ్ ఓటరు దగ్గరకు వెళ్ళి ఓటరుకు బాసటగా నిలిచి తన భుజస్కంధాలపై చేతులు వేయించుకొని ఓటు వేయించారు.

## ప్రశాంతంగా సీతారామపురంలో పోలింగ్

**సీతారామపురం మార్చి 13 (ప్రభాతవార్త):** సీతారామపురం మండలంలో ప్రశాంతంగా ఎంఎల్‌సి పోలింగ్ ముగిశాయి.పోలింగ్ ప్ర క్రియ పూర్తి అయ్యే సమయానికి గ్రాడ్యువేట్ ఓట్లు 755 గాను 501 పోల్ అయ్యాయి.పోలింగ్ శాతం 59.44శాతం, టీచర్ల ఓట్లు 49 ఓట్లకుగాను 48 పోల్ అయ్యాయి. పోలింగ్ శాతం 99 శాతం అయింది. తహసిల్దారు శ్యాం సుందర్‌రాజు పోలింగ్ ప్రక్రియను ఎప్పటికప్పుడు పరిశీలి ంచారు.ఎస్ఐ కిషోర్‌బాబు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పట్టభద్రుల పోలింగ్ శాతం 66.99, టీచర్స్ 90.87 శాతం



**కావలి, మార్చి 13 ప్రభాతవార్త:** కావలి రెవెన్యూ డివిజన్ పరిధిలోని పది మండలాల్లో సోమవారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 66.99 శాతం ఓట్లు వేశారని కావలి ఆర్డీవో శీనానాయక్ తెలిపారు. 21 వేల 388 మంది పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోవాల్సి వుండగా 14 వేల 329 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వారిలో పురుషులు 9 వేల 712, మహిళలు 4 వేల 617 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పట్టభద్రులకు సంబంధించి 26 పోలింగ్ కేంద్రాలలో ఓట్లు వేశారు. అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పది పోలింగ్ కేంద్రాలలో 1353 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. వారిలో పురుషులు 849 మంది, మహిళలు 504 మంది ఓట్లు వేశారు. దీంతో 90.87 శాతం ఓట్లు పడినట్లయింది. కావలి పోలింగ్ కేంద్రాలలో.కావలి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, బాలుర పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక సమయంలో మందకోడిగా పోలింగ్ జరిగినప్పటికీ ఆ తర్వాత బారులుగా క్యూలో నిలబడి ఓటర్లు ఓట్లు వేశారు. ఒక వైపు ఎమ్మెల్యే, మరో వైపు మాలేపాటి.జనరల్ ఎన్నికలు తలపించేలా పోలింగ్ కేంద్రాల వద్ద వైసిపి, టిడిపి పార్టీలు శిబిరాలు పోటాపోటీగా వెలిశాయి. వైసిపి శిబిరంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, వైసిపి నేతలు కూర్చోని ఓటర్లను ఆకర్షించారు. అధికార పార్టీకి ధీటుగా టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, టిడిపి నేతలతో పోటీ శిబిరం వేసి ఓటర్లను ఆకట్టుకున్నారు. పోలింగ్ కేంద్రాలకు కొద్దిదూరంలో ఇరు పార్టీల నేతలు మోహరించి ఓటర్లను ఓట్లు అభ్యర్థించడంలో పోటీలు పడ్డారు. రెండు పార్టీలు బలప్రదర్శనతో పోలింగ్ కేంద్రాల ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. భారీ పోలీస్ బలగాల బందోబస్తు మధ్య ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## సాగరంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**అనంతసాగరం, మార్చి13(ప్రభాతవార్త):** మండల కేంద్రమైన అనంతసాగరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో పట్టభద్రుల మొత్తం ఓట్లు 1377 కాగా 890ఓట్లు పోలై 64.6శాతం, ఉపాధ్యాయ మొత్తం ఓట్లు 67కాగా 67ఓట్లు పోలై 100శాతం పోలింగ్ అయినట్లు అధికారులు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అనంతసాగరం ఎస్ఐ సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కొడవలూరు మండలంలో ఎన్నికలు ప్రశాంతం

**కొడవలూరు మార్చి 13 ప్రభాతవార్త:** కొడవలూరు మండలంలో సోమవారం తూర్పురాయలసీమ పట్టబద్రుల ఎన్నికలను మండలంలో ప్రశాంతగా నిర్వహించడం జరిగింది. కొడవలూరు మండలంలోని మూడు పోలింగ్ స్టేషన్లకుగాను మొత్తం పట్టబధ్రులు 1524 ఓటురలు ఉండగా ఇందులో 1067 మంది ఓటుకు హాజరు కాగా, ఇందులో 705 మంది పురుషులు, 362 తమ మంది స్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా మొత్తం ఉపాధ్యాయుల ఓటులు 60 ఉండగా, ఇందులో 55 మంది ఓటుకు హాజరు కాగా, అందులో పురుషులు 37మంది, స్త్రీలు 18 తమ ఓటు హక్కును వినియోగించారని ఎన్నికల రిటరింగ్ అధికారి మరియు ఎంపిడీవో సుబ్రహ్మణ్యం తెలిపారు. అంతేకాక ఈ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడంలో పోలీసులు ఎక్కడ ఎలక్షన్ కోడును ఎవ్వరు దిర్వినియోగం చేయకుండా, ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు తలపడకుండా పోలీసు 144సెక్షన్ అమలుపరుస్తూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిస్తున్నామని డీఎస్పీ వీరాంజనేయరెడ్డి తెలిపారు.

## విజయంమాదే...బొల్లినేని




**వరికుంటపాడు, మార్చి13, ప్రభాతవార్త:** ఎం.ఎల్.సి ఎన్నికల్లో టి.డి.పి అభ్యర్థులు కంచర్ల శ్రీకాంత్,ఎల్.సి రమణారెడ్డిలు విజయం సాధిస్తారన్న దీమాను ఉదయగిమాజీశాసనసభ్యుడు బొల్లినేని రామారావు ధీమా వ్యక్తం చేశారు.సోమవారం జరిగిన ఎం.ఎల్.సి ఎన్నికల పర్యవేక్షణకోసం మండల కేంద్రానికి వచ్చిన బొల్లినే ని టి.డి.పినేతలను పోలింగ్ సరళిపై ఆరాతీశారు. ఈ సందర్బంగ ఆయన మాట్లాడుతు తమపార్టీ అభ్య ర్థులు విజయం సాదిస్తారని అన్నారు.ప్రస్తుత ఉదయగిరి శాసనస భ్యుడు మేకపాటి చంద్రశేఖరరెడ్డిపై వ్యంగ వ్యాస్త్రాలు కురిపిం చారు.అలాగె మాజీమంత్రి టి.డి.పినేత కంబం విజయరామిరెడ్డిసైతం మండల కేంద్రా నికివచ్చి పోలి ంగ్‌సరళిని సమీక్షించారు.ఈకార్యక్రమంలో మండలపార్టీ కన్వీనర్ చంద్రా మధుసూ దన్‌రావు, టి.డి.పినేతలు వెంకయ్య,శ్రీకాంత్‌యాదవ్,లక్ష్మీనారాయణ,రాజేంద్ర,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌ఆర్‌ఆర్ చిత్రానికి "ఆస్కార్" అవార్డు దక్కటం దేశానికే గర్వకారణం




**నెల్లూరు, మార్చి13 ప్రభాతవార్త-విద్య:** రాజమౌళి, రాంచరణ్, రామారావు ల లకయికలో వచ్చిన ఆర్‌ఆర్‌ఆర్ చిత్రానికి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆస్కార్ అవార్డు దక్కటం దేశానికిగే గర్వకారణహని రాంచరణ్ అభిమాని ప్రశాంత్‌గౌడ్ పేర్కొన్నారు.నగరంలోని స్ధానిక జనసేన కార్యాలయంలో ఆర్‌ఆర్‌ఆర్ చిత్రానికి ఆస్కార్ అందుకోటంతో అభిమానులు ఇట్స్ ఏ ప్రైడ్ మూమెంట్ పేరుతో సంభరాలు చేసుకున్నారు. భారీ కేక్‌ను కట్‌చేసి వారి ఆనందాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్‌గౌడ్ మాట్లాడుతు తెలుగు సినిమా వజ్రోత్స వ వేడుకల్లో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతు యుఎస్‌లో జరిగిన ఫిలిం ఫెస్టివల్‌వివెలితే అక్కడ భారతీయ సినిమా గుర్తించకోదగిన విధంగా ఏస్మార చిహ్నా ం లేదన్నారని గుర్తుచేశారు. ఈ రోజు తండ్రికి తగినతనయునిగా ఉంటూ నటనలో తన విశ్వరూపాన్ని చాటి ఆస్కార్ వేదికను పంచుకోవటం ఏంతో సంతోషంగా ఉందన్నారు. తెలుగువాడి ఖ్యాతిని ప్రపవంచ వ్యాప్తం చేసిన ఆర్‌ఆర్‌ఆర్ చిత్రానికి ఉత్తమ సాంగ్ క్యాటగిరీలో ఆస్కార్ రావటం యావత్ తెలుగువారు గర్వంగా చెప్పుకో దగిన అంశమన్నారు. భారత దేశచరిత్రలో తొలిసారిగా ఒరిజినల్ సాంగ్ క్యాటగిరిలో ఓ తెలుగు సినిమాకు ఈ ఖ్యాథి దక్కిందన్నారు. దర్శకులు రాజమౌళి, సంగీత దర్శకులు కీరవాణి, గేయరచయిత చంద్రభోస్, నృత్యదర్శకులు ప్రేమ్‌రక్షిత్, హీరోలు ఎన్‌టిఆర్, గ్లోబల్ స్టార్ రాంచరణ్‌ల సమీష్టి కృషితో ఇంతటి విజయం సాధించం జరిగిందన్నారు. వీరందరికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లో వీరు మరిన్ని విజయాలు సాధించి మరిన్ని ఉత్తమ అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం బాణా సంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గనుకుల కిషోర్, మదు, షాజహాన్, హేమచంద్రయాదవ్, అలేక్, వర్షన్ తదితరులు పాల్గొన్నారు.

## దగదర్తి మండలంలో పోలింగ్ ప్రశాంతం



**దగదర్తి, మార్చి13, ప్రభాతవార్త:** దగదర్తి మండలంలో సోమవారం జరిగిన పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎం.ఎల్.సి ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.ఉపాధ్యాయ ఎం.ఎల్.సి ఎన్నికలకు సంబందించి 49మంది ఓటుహక్కు కలిగివుండగ 48మంది తమ ఓటుహక్కును వినియోగించుకోగ 98శాతం పోలింగ్ నమోదైంది.పట్టభద్రుల ఎం.ఎల్.సి సంబందించి పి.ఎస్ నంబర్ 138లో 629ఓట్లకుగాను 405 ఓట్లు నమోదుకాగ, పోలింగ్‌శాతం 64.3గావుంది.అలాగే పి.ఎస్ నంబర్138ఎలో 630ఓట్లకుగాను 438నమోదుకాగ పోలింగ్‌శాతం 69.5గవుంది. పోలింగ్‌కేంద్రాన్ని జిల్లా అడిషనల్ ఎస్.పి పరిశీలించారు.ఎన్నికల కార్యక్రమాన్ని తహసిల్‌దార్ శ్రీనివాసులు,ఎం.పి.డి.ఒ విజయకుమార్,ఎస్.ఐ సుమన్ ముందస్తు జాగ్రత్తలతో పకడ్బందీ ఏర్పాట్లుచేశారు.

## దొంగ ఓట్లు వేస్తుండడంపై వై.సి.పి నేతల అభ్యంతరం



**వరికుంటపాడు, మార్చి13, ప్రభాతవార్త:** మండలంలో జరిగిన ఎం.ఎల్.సి ఎన్నికల్లో దొంగ ఓటు వేయడానికి వచ్చిన యువకుడ్ని వై.సి.పినేతలు గుర్తించి అభ్యం తరంతెలుపడంతో ఒక్కసారిగ పోలింగ్ కేంద్రంలో గందరగోళ పరిస్తితులు నెలకొ న్నాయి. ఉదయంనుంచి సాయంత్రం వరకు జరిగిన పోలింగ్‌లో ఆఖరి ఆరగంట సమయంలో మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన ఓయువకుడు అత్యుత్సాహంతో దొంగ ఓటు వేయడానికి వెళ్ళగ గుర్తించిన వై.సి.పి శ్రేణులు పోలింగ్ కేంద్రంవద్దకు పరుగులెత్తి ఆయువకుడిని ఓటు వేయకుండ ఆపారు. ఆసమయంలో విషయం తెలుసుకున్న వై.సి.పి రెండు వర్గాల నేతలు పోలింగ్‌బూతు వద్దకురాగ అదేసమయంలో జాయింట్ కలెక్టర్ కూర్మానాద్ పోలింగ్‌స్టేషన్ పరిశీలనకు రావడంతో వై.సి.పి శ్రేణులు ఆయనకు ఫిర్యాదుచేశారు.వెంటనే జె.సి ఆయువకుడ్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయా లని ఎస్.ఐ బాలమహేంద్రనాయక్‌కు సూసించారు.పోలింగ్ అనంతరం ఎన్నికల ఆధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దొంగఓట్లు వేస్తున్న యువకుడిపై కేసు నమోదుచేస్తామని ఎస్.ఐ తెలిపారు.విషయం తెలుసుకున్న ఉదయగిరి సి.ఐ గిరిబాబు హుటాహుటిన పోలింగ్ కేంద్రానికి వచ్చి ఆయువకుడినిప్రశ్నించి స్టేషన్‌కు తరలించారు.ఎంతో ప్రశాంతంగ సాగుతున్న పోలింగ్ ఈఉదంతంతో గందరగోళంగ మారిపోయింది.

## 62శాతం పోలింగ్ నమోదు

**వరికుంటపాడు, మార్చి13, ప్రభాతవార్త:** ఎం.ఎల్.సి ఎన్నికల్లో సోమవారం జరిగిన ఎన్నికల్లో 747మంది పట్టభద్రుల ఓట్లకుగాను 469మంది ఓట్లు నమోదుకాగ62.78శాతం నమోదైంది.39ఉపాధ్యాయ ఓట్లకు గాను 38 ఓట్లు పోలై 97.44 శాతంనమోదైంది.ఈపోలింగ్‌ను ఉదయంనుండి అబ్జర్‌వర్లు,మైక్రో అబ్జర్‌వర్లు తహసిల్‌దార్ అబ్దుల్‌హమీద్,ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు,ఎస్.ఐ బాలమహేంద్రనాయక్ పరిశీలిస్తు కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేశారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే రేసులో వున్న కావ్య

**కావలి, మార్చి 13 ప్రభాతవార్త:** ఎమ్మెల్యే టికెట్ రేసులో పోటీపడు తున్న ప్రముఖ పారిశ్రామికవేత్త దగుమాటి వెంకట కృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి) తన కుమార్తె సంహి తరెడ్డితో సోమవారం కావలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. తండ్రి, కూతురు పోలింగ్ కేంద్రం బయటకు వచ్చి ఓటు వేసినట్లు వేళ్ల చూపిస్తూ చిరుమందహాసంతో అందర్ని ఆకర్షించారు.

## దివ్యాంగులకు ఓటు వేసేందుకు సహకరించిన రక్షకభటులు




**కావలి రూరల్, మార్చి 13 ప్రభాతవార్త:** తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కావలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు వచ్చిన దివ్యాంగులకు రక్షకభటులు సహకరించి అందరి మన్ననలు పొందారు. దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చారు. వారితో పాటు సహాయకులు కూడా రావడంతో పోలింగ్ సిబ్బంది అనుమతి ఇవ్వలేదు. దీంతో రక్షకభటులు దివ్యాంగులను పోలింగ్ కేంద్రంలోకి తీసుకెళ్లి ఓటు హక్కు వినియోగించుకునేలా సహాయపడ్డారు. కావలి టౌన్, రూరల్‌కు సంబంధించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో వీల్‌చైర్, వసతులు కల్పించకపోవడంతో దివ్యాంగులు ఎంతో ఇబ్బందులుపడుతూ అసహనానికి గురయ్యారు.

## 12 కేజిల గంజాయి పట్టివేత..ఇద్దరు అరెస్ట్



**కావలి, మార్చి 13 ప్రభాతవార్త:** కావలి సమీపంలోని ముసునూరు టోల్‌గేటు వద్ద కావలి సెబ్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావు బృందం సోమవారం తెల్లవారుజామున చేపట్టిన తనిఖీల్లో 12 కేజిల తూకం కల్గిన గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల్ని అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారుల ఆదేశాల మేరకు ముసునూరు టోల్‌గేటు వద్ద తన సిబ్బందితో వాహనాల తనిఖీలు చేపట్టామన్నారు. సోమవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో ఎన్టీఆర్ కృష్ణా జిల్లా గుడివాడ ఆర్టీసి డిపోకు చెందిన సూపర్ లగ్జరీ బస్సు గుడివాడ నుంచి తిరుపతి వెళ్తుండగా తనిఖీ చేశామన్నారు. ఈ తనిఖీలో గంజాయి పట్టుబడిందన్నారు. తమిళనాడు రాష్ట్రం తిరువళ్ళూరు పట్టణం యంజీఆర్ నగర్‌కు చెందిన పి.కృష్ణ, నెల్లూరు పట్టణం సంజయ్‌గాంధీనగర్‌కు చెందిన షేక్ తన్వీర్‌లు ఇద్దరు కలిసి అక్రమంగా ఒక బ్యాగ్‌లో 12 కేజిల గంజాయి ప్యాకెట్లను తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. అరెస్ట్ చేసిన వ్యక్తుల సమాచారం మేరకు విజయవాడ నుండి గంజాయిని కొనుగోలు చేసినట్లు తెలిసిందని తెలిపారు. ఈ దాడుల్లో సెబ్ సిఐ శ్రీనివాసరావుతో పాటు ఎస్ఐ డి.శ్రీధర్, హెడ్‌కానిస్టేబుల్ అంకయ్య, కానిస్టేబుళ్లు హరి, గురవయ్య, యం.రవి, డి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## జోరుగా ఎన్నికల పోరు



**ముత్తుకూరు, మార్చి13, ప్రభాతవార్త:** ముత్తుకూరు మండలంలో సోమవారం జరిగిన శాసనమండలి ఎన్నికలు పోటాపోటీగా కొనసాగింది.అధిక మంది గ్యాడ్యుయేట్లు తమ ఓటును వినియోగించుకున్నారు.పోలింగ్ సరళి అనంతరం తహశీల్దార్ మనోహర్‌బాబు మాట్లాడుతూ 1,510 గ్యాడ్యుయేట్ ఓట్లకు రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.153 పోలింగ్ కేంద్రంలో 739ఓటర్లకి 577మంది ఓటు వేశారన్నారు.మొత్తం 1175మంది ఓటు హక్కును వినియోగించుకున్నా రన్నారు.ఇందులో పురుషులు 764,మహిళలు 411మంది,అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీలో 49ఓటర్లుకు 48మంది ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు.వీరిలో పురుషులు 25మంది,మహిళలు 23మంది ఓటుహక్కును వినియోగించుకున్నారన్నారు.గ్రాడ్యుయేట్ శాతం 77.81,ఉపాధ్యాయులు 97.96శాతం పోలింగ్ జరిగిందన్నారు.ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగాయని ఆయన తెలిపారు.

## నాసిరకంగా పునాది లెవల్ పనులు



**వలేటివారిపాలెం మార్చి 13, ప్రభాతవార్త** మాలకొండ టు సింగరాయకొండ 167బి జాతీయ రహదారి విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.మాలకొండ నుంచి కందుకూరు మీదుగా సింగరాయకొండ వరకు 45.7 కి.మీ దూరములో విస్తరణ పనులును నెల రోజుల కిందట మాలకొండ నుంచి ప్రారంభించారు.ఇందుకోసం రూ.310కోట్లు కేటాయించారు.విజయవాడకు చెందిన వల్లభనేని కనస్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో పనులు చేస్తున్నారు.ప్రస్తుతం పునాది లెవల్‌లో పనులు జరుగు తున్నాయి.ఇందులో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఉన్నతాధికారులు, పాలకులు ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాల్సినదిగా పలువురు విజ్ఞప్తిచేస్తున్నారు. రోడ్డు ప్రాధాన్యత: మాలకొండ నుంచి సింగరాయకొండ వరకు గల ఈ రోడ్డుకు ఎంతో ప్రాధాన్యత ఉంది. నెల్లూరు, ప్రకాశం జిల్లాల పరిధిలోని లింగసముద్రం,పామూరు,వలేటివారిపాలెం,కందుకూరు,పీసీ పల్లె, పొన్నలూరు సింగరాయకొండ మండలాల ప్రజలకు ఎంతో ఉపయోగకరం.నిత్యం కందుకూరు,ఒంగోలు పట్టణాలకు వివిధ పనులపై రాకపోకలు చేస్తుంటారు. రైలు ప్రయాణం చేయాలంటే కందుకూరు నుంచి సింగరాయకొండ రైల్వేస్టేషన్‌కి ఈ రోడ్డునే వెళ్లాల్సి ఉంది.ఇందుకోసం నిత్యం బస్సులు,ఆటోలు,లారీలు,బైక్‌లు తదితర వాహనాలతో ఈ రహదారి రద్దీగా ఉంటుంది.బెంగుళూరు,ప్రొద్దుటూరు,ఒంగోలు,చీరాల,కందుకూరు,ఉదయగిరి,తిరుపూరు డిపోలకు చెందిన బస్సులు సుప్రసిద్ద పుణ్యక్షేత్రం మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం సైతం ఈ రోడ్డులోని ఉండడం గమనార్హం.ప్రస్తుత రోడ్డు పరిస్దితి: ఇంతటి ప్రాధాన్యత గల ఈ రోడ్డు ఉమ్మడి రాష్ట్రంలో ఆర్ అండ్ బి పరిధిలో ఉండేది.7 మీటర్లు వెడల్పుతో రాకపోకలకు అసౌకర్యంగా ఉండేది.తరచూ ప్రమాదాలు చోటు చేసుకునేవి.కందుకూరు నుంచి సింగరాయకొండ వరకు గల 15కి.మీ దూరం మరీ దారుణంగా ఉండేది.ఎదురొచ్చే వాహనానికి సైడు ఇవ్వడానికి డ్రైవర్లు నానా యాతన పడుతుంటారు.రాత్రిళ్ల వీరి పరిస్దితి వర్ణనాతీతం.తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.దశాబ్దాల తరబడి ఈ రోడ్డును 4లైన్లు రహదారిగా విస్తరించక పోవడాన్ని అనేక మంది ఆక్షేపించేవారు. దీనికి తోడు మెయింటినెన్స్ అధ్వానంగా ఉండేది.రోడ్డంతా గుంతలే. కంకరలేచి రాళ్లు బయట పడ్డాయి.దీంతో ప్రజలుకు చాలా ఇబ్బందిగా ఉండేది. జాతీయరహదారి హోదా - ప్రజల హర్షం: రాష్ట్రవిభజనానంతరం ఈ రోడ్డుకు 167బి అను నంబరుతో జాతీయరహదారి హోదా కల్పించారు. రెండేళ్ల కిందటే రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారు.ప్రస్తుతం ఉన్న 7మీటర్లు రోడ్డును 12మీటర్లు వెడల్పు మేరవిస్తరరించదలచారు.ఇందుకోసం రూ.310కోట్లు కేటాయించారు.2018లోనే వలేటివారిపాలెం మండలంలోని చుండి, వీవీపాలెం, బడే వారిపాలెం,చెర్లోపాలెం గ్రామాలలో బైపాస్ రోడ్డుకు అవసరమైన భూసేకరణ ప్రారంభించి 2021లో పూర్తిచేశారు.2018లో ప్రారంభించి 2021లో పూర్తిచేశారు.విస్తరణకు అవసరమైన 7.27 హెక్టార్లు భూమిని సేకరించారు.ఇందుకోసం మండలంలోని 44మంది రైతులకు సుమారు రూ.1.9కోట్లు చెల్లించారు. ఆ తరువాత టెండరు ప్రక్రియ ప్రారంభించారు. తొలుత 33శాతం లెస్‌తో ఏడాది క్రితమే ఉత్తరాదికి చెందిన ఓ కాంట్రాక్టర్ చేజిక్కించుకున్నారు.ఆ తరువాత ఆయన తన వల్లకాదని చెతులెత్తేశారు.మరలా జరిగిన రీటెండరు ప్రక్రియలో వల్లభనేని కన్‌స్ట్రక్షన్స్‌వారు 23శాతంతో టెండరు చేజిక్కించుకున్నారు.గత నెల రోజులకిందట మాలకొండ నుంచి పనులు ప్రారంభించారు. ప్రస్తుతం పునాది లెవల్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. నిబంధనలు నిల్-నాసిరకంగా పనులుప్రస్తుతం మాలకొండ నుంచి చెర్లోపాలెం వరకు రోడ్డుకి ఇరువైపుల మార్జిన్‌లో పునాది లెవల్ పనులు చేపట్టారు. అదేవిధంగా వలేటివారిపాలెంలో జనార్దన స్వామి దేవాలయ సమీపాన గల భూములు మీదుగా పిరమిడ్‌వరకు బైపాస్ రోడ్డు పార్మేషన్ పనులు చేస్తున్నారు. ఈ పనులను నాసిరకంగా చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.చాలా చోట్ల పునాదిలోతుగా తీయడం లేదని, గట్టి గ్రావెల్‌ను ఉపయోగించలేదని,పునాదిలోని మట్టినే అటు ఇటూ సర్ది పనులు చేస్తున్నారని,వాటరింగ్ తూతూ మంత్రంగా చేస్తున్నారని, పునాది ఆరోపణలు ఉన్నాయి.నాసిరకం గ్రావెల్‌గల ఒక చేనును కొనుగోలు చేశారని, అందులోని మట్టిలో గట్టితనం లేదని పలువురు వివరిస్తున్నారు. ప్రాథమిక దశలోని పునాది గట్టిగా ఉండకపోతే ఆ పైన ఎంత నాణ్యతప్రమాణాలు పాటించినా రోడ్డు కుంగి పోతుందని పలువురు వివరిస్తున్నారు. ఈ విషయమై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిసారించి నాణ్యతా ప్రమాణాలతో కూడిన రోడ్డును నిర్మించాలని పలువురు సూచిస్తున్నారు.పదికాలాలపాటు పదిలంగా ఉండాల్సినపనులలోనాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచిస్తున్నారు.ప్రస్తుతం పనులు ప్రాథమిక దశలో ఉన్నాయి.

## బుచ్చిలో ప్రశాంతంగా ముగిసిన ఎంఎల్‌సి ఎన్నికలు



**బుచ్చి మార్చి 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెంలో పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. గ్రాడ్యుయేట్స్ 65.63 శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే ఉపాధ్యాయులకుసంబంధించి 92.01 ఒక్క శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎస్ఐ వీరప్రతాప్ ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తమ నాయకులతో కలిసి పోలింగ్ సరళిని పరిశీలించారు. అలాగే బిజెపి జిల్లా అద్యక్షులు భరత్‌కుమార్‌యాదవ్ ఓటింగ్ సరళిని పరిశీలించారు. కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్చి దినేష్‌రెడ్డి తమ అనుచరులతో కలిసి పోలింగ్ సరళని పరిశీలించారు. పట్టభద్రుల బాగానే ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పవచ్చు.

## చలో మచిలీపట్నం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**బిట్రగుంట, మార్చి 13 ప్రభాతవార్త** జనసేన పార్టీ 10వ ఆవిర్బావ దినాన్ని ఈ నెల 14వ తేదిన మచిలీపట్నంలో ఏర్పాటు చేస్తున్నందున ఈ కార్యక్రమాన్ని జనసేన సైనికులు, పవన్‌కళ్యాణ్ అభిమానులు జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎస్.కె.నూరుద్దీన్ పిలుపునిచ్చారు. బోగోలులో సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ ఈ ఆవిర్బావ దినోత్సవానికి హాజరయ్యేందుకు కావలి నుండి ప్రత్యేక బస్సును ఏర్పాటు చేశారని కావున పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు అందరు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గంగపట్ల సురేష్, మహేష్, వేణుగోపాల్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురంలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



**కొండాపురం, మార్చి 13 ప్రభాతవార్త** కొండాపురం మండలంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రమైన కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 121వ పోలింగ్ కేంద్రంలో పట్టభద్రులు ఓట్లు వేసేందుకు, 61వ పోలింగ్ కేంద్రంలో ఉపాధ్యాయులు ఓట్లు వేసేందుకు రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 4 గంటలకు ముగిసింది. మండలంలో మొత్తం 888 మంది పట్టభద్రులు వుండగా 519 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 58.44 ఓటింగ్ శాతం నమోదైంది. ఉపాధ్యాయులు 27 మంది వుండగా 26 ఓట్లు పోలయ్యాయి. నెల్లూరు జాయింట్ కలెక్టర్ కూర్మానందం పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ వున్న తహశీల్దార్ ఆర్.బ్రహ్మయ్య, ఎస్ఐ షేక్ ఖాజావలిలను పోలింగ్ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.

## సంగంలో ప్రశాంతంగా ముగిసిన ఎంఎల్‌సి పోలింగ్



**సంగం మార్చి 13ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలో పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎన్నికలు ప్రశాంతం గా ముగిశాయి. సంగం హైస్కూల్‌లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.పట్టభద్రులు పోలింగ్ 1292 ఓట్లు 833 పోల్ కాగా 64.5శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. టీచర్స్‌కి సం బంధించి 75 ఓట్లుకు గాను 72 పోల్ అయ్యాయి.టీచర్లు 96శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పోలింగ్ సెంటర్ వద్దకు వచ్చి ఎన్నికల సరళిని పరిశీలించారు. సిఐ రవినాయక్,ఎస్ఐ నాగార్జునరెడ్డి ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ ఎన్నికలలో పట్టభద్రులు బాగా ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పవచ్చు.

## పొదలకూరులో పోలింగ్ ప్రశాంతం



**పొదలకూరు మార్చి 13 ప్రభాతవార్త** పొదలకూరులో సోమవారం తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఉపాధ్యాయుల ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం 8 గంటల నుండే పోలింగ్ ప్రారంభం అయింది.సాయింత్రం వరకు పోలింగ్ శాతం నమోదు అవుతునే వుంది.పట్టభద్రుల పోలింగ్ 63.17 శాతం,ఉపాధ్యాయుల పోలింగ్ 87 శాతం నమోదు అయింది.పట్టభద్రులు,ఉపాధ్యాయులు ఉద౦ం నుండే పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.పొదలకూరు మండలంలో 2 వే 596 మంది పట్టభద్రులుండగా వీరిలో 16 వందల 4 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.166 మంది ఉపాధ్యాయ ఓట్లు ఉండగా వీరిలో 144 మంది ఓట్లు వేశారు.వీరికోసం నాలుగు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.స్దానిక తహసిల్దారు ప్రసాద్ పోలింగ్‌ని పర్యవేక్షించా రు. పొదలకూరు సిఐ సంగమేశ్వరరావు,ఎస్ఐ ఖరిముల్లా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

# మండలి ఎన్నికల పోలింగ్ ప్రశాంతం



**జలదంకి,మార్చి13.ప్రభాతవార్త:** శాసనమండలి ఎన్నికల పోలింగ్ సోమవారం జలదంకిలో ప్రశాంతంగ జరిగింది.స్తానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఏర్పాటుచేసిన 122వ బూతులో పట్టభద్రుల నియోజకవర్గం,62వ బూతులో ఉపాద్యాయ నియోజకవర్గానికి ఏర్పాట్లుచే శారు. ఉదయం 8గంటలకు ప్రారంభమైన ఓటింగ్ ప్రక్రియ సాయంత్రం4గంటలవరకు నిర్వహించారు.ఉదయంనుంచే ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించు కునేందుకు బారులుతీరాలు.ఉపాద్యాయ నియోజక వర్గానికి సంబందించి 29ఓట్లకు గాను అందరు ఓటుహక్కు వినియోగించు కు న్నారు.దీంతో నూరుశాతం పోలింగ్ నమోదైంది.అలాగేపట్టభద్రుల నియోజకవర్గానికిసంబందించి 981ఓట్లకు గాను 660 ఓట్లు పోలయ్యాయి.శాతం 67.27 గ నమోదైంది.డివిజన్ ఎన్నికల ప్రత్యేకాధికారి సాంబశివారెడ్డి ఓటింగ్‌తీరు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. అలాగే జిల్లా ఎ.ఎస్.పి ప్రసాద్ ఎన్నికల ప్రక్రియ,ఏర్పాట్లు వంటివి పరిశీలించారు.ఈఎన్నికల సందర్బంగ ఎస్.ఐ వీరేంద్రబాబు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.ఏర్పాట్లు పకడ్బందీగ చేశారు.కాగా కావలి మాజీశాసనసభ్యుడు,వైఎస్.ఆర్.సి.పి రాష్ట్రరాజకీయ సలహాసభ్యుడు వంటేరు వేణుగోపాలరెడ్డి తమ ఓటుహక్కును వినియోగించుకోవడం ప్రత్యేకతను చాటుకుంది.

### ఎన్నికల నోటిఫికేషన్

ఇందు మూలంగా ది నెల్లూరు జర్నలిస్టుల పరస్పర సహాయక సహకార గృహ నిర్మాణ సంఘం లిమిటెడ్, నెల్లూరు సభ్యులు అందరికీ తెలియజేయునది ఏమనగా 31-10-2020న నెల్లూరు దర్గామిట్ట ప్రాంతంలో గల ఎన్.జి.వో. హోమ్ వెనుక వున్న మీటింగ్ హాలులో జరిగిన సర్వసభ్య సమావేశం (జనరల్ బాడీ)లో సంఘమునకు నూతన కార్యవర్గమునకు ఎన్నికలు జరుగువరకు పూర్తి స్థాయి కార్యకలాపాలు నిర్వహించేందుకు అడహక్ కమిటీని ఎన్నుకోవడమైనది.

1. 20-02-2023న సొసైటి జారీ చేసిన ఎన్నికల నోటీసు ప్రకారం 14-03-2023వ తేదీన ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ జారీ.
2. 02-04-2023న ఎన్నికలు నెల్లూరు దర్గామిట్ట ప్రాంతంలో గల ఎన్.జి.వో. హోమ్ వెనుక వున్న మీటింగ్ హాలులో జరుపబడును.
3. 02-04-2023న ఉ. 9.30ని. నుండి 10.30 ని. వరకు ఎన్నికల నామినేషన్ల స్వీకరణ
   - ॥ ఉ. 10.30ని. నుండి 11.30ని. వరకు నామినేషన్ల పరిశీలన
   - ॥ ఉ. 11.30 ని. నుండి 12.30ని. వరకు నామినేషన్ల ఉపసంహరణ
   - ॥ మ. 01.30ని. నుండి ఎన్నికలు / ఓటింగ్, అనంతరం కౌంటింగ్
   - ॥ మ. 03.30ని. నుండి నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక

**నియమ, నిభంధనలు :**

1. 23-02-2023 నుండి 28-02-2023 వరకు రెన్యువల్ చేసుకున్న సభ్యులకు మాత్రమే డైరెక్టరుగా పోటీచేయుటకు, పోటీచేయు అభ్యర్థులను బలపరిచేందుకు, ఓటు వేసేందుకు అర్హులుగా పరిగణించబడును.
2. రెన్యువల్ చేసుకున్న సభ్యులకు సొసైటి జారీ చేసిన ఐడి కార్డుతో పాటు ఆధార్ కార్డు తీసుకు రావలెను.
3. డైరెక్టరుగా పోటీ చేసేందుకు సభ్యులు నామినేషన్ రుసుము క్రింద 500 రూపాయలు చెల్లించవలెను. నామినేషన్ల పరిశీలనలో నామినేషన్ చెల్లకపోయినా, నామినేషన్ ఉపసహరణ చేసుకున్నా రుసుము తిరిగి చెల్లించబడదు (వాపసు ఇవ్వబడదు).
4. మార్చి 2023లో సొసైటి వారు జారీ చేసిన గుర్తింపు కార్డు కలిగిన వారు మాత్రమే ఎన్నికల ఆవరణలోనికి ప్రవేశమునకు అర్హులు.
5. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో మార్పులు, చేర్పులు చేయుటకు ఎన్నికల అధికారికి పూర్తి అధికారం కలదు.

తేది : 14-03-2023

ఇట్లు... యం. సుందరయ్య, బి.కాం., బి.ఎల్.
అడ్వకేట్ & ఎలక్షన్ ఆఫీసర్
ది నెల్లూరు జర్నలిస్టుల పరస్పర సహాయక సహకార
గృహ నిర్మాణ సంఘం లిమిటెడ్, నెల్లూరు

## యాదవ భవన నిర్మాణానికి రూ. కోటి విరాళం



**నెల్లూరుటౌన్,మార్చి13 ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని కోండాయ పాళెం గెటు సమీపంలో నిర్మించ తలపెట్టిన యాదవ బవన నిర్మాణానికి ఐసిడబ్యూఏసౌత్ ఇండియా అసోషియేషన్ ఛైర్మన్ చిన్న మస్తానయ్య, మైడాక్టర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బోలిగర్ల మస్తాన్ యాదవ్‌లుసంయుక్తంగా రూ. 1 కోటి విరాళం ప్రకటించారాని యాధవ భవన ట్రస్ట్ వ్యవస్ధాపక ఛైర్మన్ బోమ్మి నాగ కిశోర్ యాదవ్ సోమవారం తెలిపారు.ఈ భవన నిర్మాణాని రూ. 10 కోట్లు ఖర్చు అవుతుందని ప్రాధమిక అంచానాలు వేశారాన్నారు. ఇందులో బాగంగా మొదటి అంతస్తు నిర్మాణానికి చిన్న మస్తానయ్య, బోలిగర్ల మస్తాన్ యాదవ్‌లు రూ. కోటి విరాళం ప్రకటించారన్నారు. ఈ సందర్బంగాఆయన మాట్లాడుతూ యాదవులు అన్ని రంగాలలో అభవృద్ది సాధించేందుకు భవిష్యత్ కార్యచరణను రూపోందిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా చట్టసభలలో కుల గణన ప్రకారం సీట్ల కేటాయింపు జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లడం జరుగుతుం దన్నా రు. ఆదివారం జరిగిన శంకుస్ధాపన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు, మాజీ మంత్రి,నగర శాసన సభ్యుడుపి. అనీల్ కుమార్‌లు పాల్గోని తన వంతు సహకారలు అందిస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. యువత పారిశ్రామిక వేత్తలుగాఅభివృద్ది చెందేందుకు ఎంటర్ పెన్యూర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్, స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్స్, కళ్యాణ మండపం,మినీ పంక్షన్ హాల్, విద్యార్దులకు వసతి గృహాలు, సమావేశ మందిరం, యోగా,క్రీడా మైదానం, జిమ్ వంటివి ఏర్పాటు చేయడం జరుగుతుంనది ఆయన అన్నారు. ప్రతి యాదవులు ఈ భవన నిర్మాణానికి సహాయ,సహకారాలు అందించి, భవన నిర్మాణపనలు వేగవంతంగా జరిగేలా పనులలో భాగస్వామ్యం కావాలన్నారు. ఆదివారం జరిగిన ఈ యాధవ భవన నిర్మాణ భూమి పూజకు రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన్ రావు,బీదా గిరి యాదవ్,మాజీ ఐఎఎస్,ఏపిఐఐసి ఛైర్మన్ కృష్ణయ్య,ఏపిడిఎల్‌డిఎఛైర్మన్ గోల్లపల్లి విజయ కుమార్,నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,తదితరులు హాజరైనారు.ఈ భూమి పూజలకు హాజరైన యాదవ సంఘ నాయకులు,కార్యకర్తలకు ఆయన ధన్యవాధాలు తెలిపారు.

## అంబాపురంలోని 11.70 ఎకరాల భూమి దళితులదే



**నెల్లూరుటౌన్,మార్చి13ప్రబాతవార్త** శ్రీ పోట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు గ్రామీణ నియోజ కవర్గంలోని కోత్తూరు అంబాపురం సర్వే నెం.1/1లోని11.70 ఎకరాల భూమి మూమ్మాటికి ధళితులదేనని పలువురు ముస్లీంలు సృష్టం చేశారు. సోమవారం సంఘటనా స్దలంవద్ద పలువురు ముస్లీం సోదరులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.1970వ సంవత్సరంలో ప్రభుత్వం ఈ సర్వే నెంబరులోని 11.70 ఎకరాల భూముని దళితులకు కేటాయించారని తెలిపారు. ఐతే కోందరు నెల్లూరు నగరంలోని ఒకరిద్దరిపైఈ భూమి పై కన్నుపడి ప్రస్తుతం ఈ భూమి విలువ అధికంగా వుండటంతో ఈ భూమిన కబ్జా చేసేందుకు కుట్ర జరుగుతున్నట్లువారు ఆరోపించారు.. ముస్లీం మత పెద్ద జానీబాయ్, రియాజ్ కాలేషా, బాబు తదితరులు మాట్లాడుతూ ఎన్నో ఎళ్లనుండిమాదిగల ఆధీనంలో ఈ భూమి వుందన్నారు. ఒకరిద్దరు నేతలు విలువైన ఈ భూమిని కాజేసేందుకు కోంతమందితోకుమ్ముకై ప్రలోభాలకు లోనై మాదిగలపై దాడులు చేస్తామంటూ బెదిరంపులకు గురిచేస్తున్నారని తీవ్రస్ధాయిలో ఆరోపణలు చేశారు. ఇది మంచి పద్దతి కాదని, ఇలాంటి చర్యలను మానుకోవాలని వారు హితవు పలికారు. యంఆర్‌పిఎస్ వర్కింగ్ ప్రసిడెంట్‌పందింటి సుబ్బయ్య మాదిగ మాట్లాడుతూ 1970 నుండి దళితుల ఆధీనంలో వుండే ఈ భూములను దళితులకే కేటాయించాలని డిమాండ్‌చేశారు. యంఆర్‌పిఎస్ వ్యవస్ధాపక ఆద్యక్షుడు పల్లాల శ్రీనివాసులు మాట్లాడుతూ దళితులకు అండగా పోరాటం కోనసాగుతుందని తెలిపారు.కన్యకేశ్వర రావు, రియాజ్, మావు లూరి సురేష్ బాబు,చిన్నయ్య, సల్మాన్,కామేష్, రఘు, గురవయ్య,ప్రవీణ్,మన్నెం కుమార్ తదితరులున్నారు.

## సైదాపురం మండలంలో ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



**సైదావురం, మార్చి13, ప్రభాతవార్త** మండలకేంద్రమైన సైదాపురంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి .ఎన్నికలుప్రశాంతంగా ముగిసాయి.పట్టుభద్ర ఎన్నికల పోలింగ్ 66.01శా తం, ఉపాధ్యాయ ఎన్నికల్లో 96.22శాతం నమోదైయ్యాయి.రావూరు సిఐ కోటేశ్వరరావు పర్యవేక్షణలో సైదాపురం ఎస్సై నాగబాబు, సిబ్బంది, ఎంపిడివో, తహశీల్దార్ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలింగ్ ముగిసింది.మండలంలో 1524పట్టుభద్రుల ఓటర్లు ఉండగా 990మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.53మంది ఉపాధ్యాయులకు ఓటు హక్కు ఉండగా 51మంది తన ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎన్నికల అధికారి తహశీ ల్దార్ విజయలక్ష్మీ,ఎంపిడివో ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు.

## పటిష్ట బందోబస్త్ నడుమ ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

**మర్రిపాడు, మార్చి13ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మర్రిపాడులోని పోలింగ్ బూత్ వద్ద సోమవారం పోలీసులు ఏర్పాటు చేసిన పటిష్ట బందోబస్త్ నడుమ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణం నడుమ సజావుగా జరిగాయి. ఈ ఎన్నికల్లోపట్ట భద్రుల మొత్తం ఓట్లు 1016ఓట్లు ఉండగా 603మంది తమ ఓటును వినియోగించుకున్నారు. పోల్ అయిన ఓట్లు వివరాలిలా ఉన్నాయి. ఉపాధ్యాయుల ఓట్లు 94శాతం పోల్ కాగా, పట్టభద్రుల ఓట్లు 59శాతం పోల్ అయ్యాయి. ఈసందర్భంగా ఎస్ఐ విశ్వనాధరెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విజయారావ్ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పోలింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్‌లను ఎలక్ట్రానిక్ పరికరాలను , ఇంక్‌పెన్‌లను అనుమతించడం లేదని ప్రశాంతమైన వాతావరణం నడుమ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. తహసిల్దార్ హేమంత్‌కుమార్ మాట్లాడుతూ పోలింగ్‌కేంద్రాల వద్ద ఎన్నికల నియమాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి వైద్యం హెల్ప్ బోర్డులను ఏర్పాటు చేసి బయటి వ్యక్తులను పోలింగ్‌కేంద్రాల పరిధిలోకి , పరిసర ప్రాంతాల్లోకి రాకుండా పోలింగ్ ప్రక్రియను సజావుగా జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పలువురు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు



**వలేటివారిపాలెం మార్చి 13, ప్రభాతవార్త** వలేటివారిపాలెంలో సోమవారం నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. శాసనమండలి తూర్పు రాయలసీమ పట్టభద్రుల సభ్యులు మరియు ఉపాధ్యాయ సభ్యులు ఎంపికకు వలేటివారి పాలెం జెడ్పీ హైస్కూలులో ఉదయం 8గం॥ నుంచి సాయంత్రం 4గం॥ల వరకు పోలింగ్ నిర్వహించారు.మండలంలో పట్టభద్రులకు 1455 ఓట్లు ఉన్నాయి.ఇందులో 72.47 శాతం పోలయ్యాయి.1063మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఇందులో శాఖవరం నివాసి 1964లో డిగ్రీ పాసైన 80ఏళ్ల వయస్సుగల వడ్లమూడి హనుమంతరావు, ఎమ్మెల్సే తూమాటి మాధవరావులు ఇక్కడే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అదే విధంగా ఉపాధ్యాయ అభ్యర్థికి 36ఓట్లు ఉండగా 35మంది ఓటర్లు హాజరైనారు.అనగా 97.2శాతం ఓట్లుపోలయ్యాయి. ఈ కార్యక్రమాన్ని తహసిల్దార్ కెవిబిటి సుందరమ్మ, ఎంపీడీవో రఫీక్ అహ్మద్, ఆర్ ఐనరసయ్యలు పోలింగు ఏర్పాట్లును పర్యవేక్షించారు.ఎస్ఐ సుదర్శన్ శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

**కోలాహాలంగా ఎన్నికల సందడి:** వలేటివారిపాలెంలో ఎమ్మెల్సీ ఎన్నికలు సాదారణ ఎన్నికలను మైమరిపించాయి.ఈ పోలింగ్ మునుపెన్నడూ ఇలా జరగలేదు.వైసీపీ,టీడీపీ, పీడీఎఫ్ పార్టీల పోటీ అభ్యర్దుల తరపున వలేటివారిపాలెంలో శిబిరంలు ఏర్పాటు చేశారు. షామియానాలు ఏర్పాటుచేసుకొని ఓటర్లుకు స్లిప్‌లను అందచేశారు. హాజరైన ఓటర్లుకు భోజనసౌకర్యం కల్పించారు.ఇందులో వైసీపీ తరపున ఎంపీపీ మౌనిక, జెడ్పీటీసీ ఇంటూరి భారతి,మీడియా ప్రతినిధి పరిటాల వీరాస్వామి,వైసీపీ నేతలు అనుమోలు వెంకటేశ్వర్లు,అనుమోలు లక్ష్మి నరసింహం,యాళ్ల శివకుమార్‌రెడ్డి,నాగిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి,గుత్తా ఆంజనేయులు, గురిజాల కిష్టయ్య, ఇరపని సతీష్‌ల,అనుమోలు వెంకటస్వామి, గుత్తా గోపితోపాటు ఆయా గ్రామాల నేతలు శిబిరంలో పాల్గొన్నారు. టీడీపీ నుంచి మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం, లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ ప్రగడా శ్రీనివాస్,నేతలు వలేటి నరసింహం, కె.హర్ష, బద్దిపూడి శిఖామణి, బెంజమన్, గట్టమనేని లక్ష్మినరసింహంలు,పీడీఎఫ్ తరపున మన్నం మాధవరావుతోపాటు పలువురు టీచర్లు నేతలు పాల్గొన్నారు.

**మెజారిటీపై ధీమా !** మండలంలో మెజారిటీ ఓట్లుపై వైసీపీ,టీడీపీ,పీడీఎఫ్ అభ్యర్దులు ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా గెలుపులో పీడీఎఫ్ అభ్యర్ది కీలకపాత్ర పోషించనున్నట్లు పలువురు విశ్లేషిస్తున్నారు.పీడీఎఫ్ అభ్యర్ది వలన తమకు మెజారిటి తగ్గినా తమ అభ్యర్దే ముందంజలో ఉంటారని వైసీపీ మీడియా ప్రతినిధి పరిటాల వీరాస్వామి,అనుమోలు వెంకటేశ్వర్లు, శివకుమార్‌రెడ్డి తదితరులు తెలిపారు.ఇదిలా ఉండా గెలుపు తమదేనని టీడీపీ మాదాల లక్ష్మినరసింహం, లాయర్ శ్రీనివాస్ తదితరులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రశాతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



**మనుబోలు,మార్చి13,ప్రభాతవార్త** సోమవారం మండలకేంద్రమైన మనుబోలులో జరిగిన శాసనమండలి ఎన్నికలు ప్రశాతంగా ముగిసాయి.పట్టుభద్రులు,స్థానిక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బాలికల హైస్కూల్లో ఏర్పాటు చేశారు.మండలంలోని అన్నిగ్రామాలకు చెందిన ఓటర్లు ఇక్కడికి వచ్చి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాతంగా ఎన్నికలు జరగడంపట్ల అన్ని వర్గాల ప్రజలు సంతోషం వ్యక్తపరిచారు.వైయస్సార్‌సిపి,టిడిపి శ్రేణులు పోటాపోటీగా ప్రచారం నిర్వహించి తమవారిని పోలింగ్ కేంద్రాల వద్దకు ఓటుకోసంతీసుకువచ్చారు.కోదండరామాపురంలో వైసిపి,టిడిపి,బిజెపి పార్టీలకు చెందిన శిభిరాల వద్దకు వచ్చిన ఓటర్లను ఓటు వేయాలని అభ్యర్థించారు.సాయంత్రం 4గంటలకు ఎన్నికలు ముగిసాయి.మండలంలో 1230మంది పట్టు భద్రుల ఓటును వినియోగించుకున్నారు.79.5శాతం ఓటింగ్ నమోదైందని తహశీల్దార్ సుధీర్ తెలిపారు.

## ఎన్నికల సరలిని పరిశీలించిన కురుగొండ్ల



**సైదాపురం,మార్చి13,ప్రభాతవార్త** మండలకేంద్రమైన సైదాపురంలో సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల సరలిని టిడిపి ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పర్యవేక్షించారు.ఆయన రాష్ట్రకార్యదర్శి గంగోడు నాగేశ్వరరావు,ఇతర నాయకులతో కలిసి సైదాపురం వచ్చారు.ఎన్నికల విధానంపై పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.తెలుగుదేశం నేతలతో సమావేశమైయ్యారు.ఈ ఎన్నికల్లో కంచర్ల శ్రీకాంత్‌కు మెజారిటీ వచ్చే దిశగా పనిచేయాలని టిడిపి నేతలకు పిలుపునిచ్చారు.ఆయనవెంట టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి,దిలీప్ చౌదరి,వరదబండి వెంకటేశ్వరరెడ్డి, రమణయ్యానాయుడు,నరమారు వెంకటేశ్వరరెడ్డి,బోయిన రమేష్‌బాబు,రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్త్



**వింజమూరు, మార్చి13ప్రభాత వార్త:** వింజమూరులో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కలిగిరి సిఐ సాంబశివరావ్ , తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు, ఎంపిడిఒ ప్రసన్నకుమారి, ఎస్ఐ జంపానికుమార్‌లతో కలసి పోలింగ్ బూత్‌ల వద్ద విధుల నిర్వహణ , తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు . పోలింగ్‌కేంద్రాలకు ఓటర్లు, ఏజెంట్లు మినహా బయట వ్యక్తులకు అనుమతిని ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి అభ్యర్థుల విజయం తథ్యం : మేకపాటి



**సీతారామపురం మార్చి 13 ప్రభాతవార్త** తూర్పురాయలసీమ పట్టభద్రుల వైసిపి ఎంఎల్‌సి అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిల గెలుపుఖాయమని ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.సోమవారం సీతారామపురంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతు విద్యావంతులు సౌమ్యుడుగా గుర్తింపు ఇద్దరు వైసిపి అభ్యర్దులను ఓటర్లు గుర్తుపెట్టుకొని ఓటు వేశారని 16 వ వతేదిన కౌటింగ్‌లో వైసిపి విజయడంఖా మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.వైసిపి ఎంఎ ల్‌సి అభ్యర్దులను గెలిపించుకోవడానికి ఇప్పటి వరకు మండలంలో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కర్ని పార్టీ తరపున అభినందించారు .సీతా రామపురంలో ఎంపిటిసి రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరక్టర్ పి.సి అల్లూరు రాజు, మాజి జడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి,మాజీ వైస్ ఎంపిపి రామిశెట్టి తిరుప తయ్య, ఇతరనాయకులు ఎంఎ ల్‌సి అభ్యర్దుల కోసం ఎంతో కష్టపడ్డారని పోలింగ్ ఉత్సహాన్ని చూస్తుంటే వైసిపి గెలుపు ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశా రు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి చెరుకుపల్లి రమణారెడ్డి, మండ కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బా రెడ్డి,అయ్యవారిపల్లి సర్పంచ్ దుర్గయ్యయాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## విశ్వనాధరావుపేటలో వీధి కుక్కల స్వైర విహారం...తీవ్రంగా గాయపడ్డ రైల్వే గార్డు



**బిట్రగుంట, మార్చి 13 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని రామస్వామిపాళెం మీదుగా సోమవారం రైల్వే గార్డు డి.శ్రీనివాసులు విధులకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వీధి కుక్కలు ముట్టడించి ముప్పెట దాడికి గురి చేశాయి. దీంతో గాయపడ్డ అతనిని స్థానికులు 108 వాహనం ద్వారా వైద్య చికిత్స నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. కాగా బోగోలు, విశ్వనాధరావుపేట మేజర్ పంచాయతీలలో వీధికుక్కల, కోతుల బెడత తీవ్రంగా వుందని పాలకులు, అధికారులు స్పందించి వీటి బారినపడకుండా ప్రజలను రక్షించాలని వారు కోరుతున్నారు.

## మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు తెలియజేయాలి



**కావలి రూరల్, మార్చి 13 ప్రభాతవార్త** భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు తెలియజేసే విధంగా చిన్నారుల నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనీయమని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి కచ్చేరిమిట్ట బాలాజీ వీధిలో వేంచేసి యున్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల ముగింపు సందర్బంగా విఘ్నేశ్వర నృత్య కళానిలయం నాట్యాచార్యులు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన చిన్నారుల నృత్య ప్రదర్శన అందరిని ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై చిన్నారుల నృత్య ప్రదర్శన తిలకించారు. చిన్నారులకు మెమోంటోలు అందజేసి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. చిన్నారులను విద్యలోనే కాకుండా కళలు, క్రీడల పట్ల మక్కువ చూపే విధంగా తీర్చిదిద్దాలని తల్లిదండ్రులను కోరారు. కళలు అంతరించిపోకుండా ఇలాంటి ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని నాట్యాచార్యులు ఉమామహేశ్వరరావును అభినందించారు. కావలి పట్టణంలో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో కళానిలయంకు స్థలాన్ని కూడా కేటాయించడం జరిగిందని దాని నిర్మాణం త్వరలో పూర్తవుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా నిర్వహించాలని అందుకు నా సహాయ సహకారాలు ఎల్లవేళలా వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, మండలి కృష్ణారావు, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు అన్నవరం వెంకట సత్యనారాయణ, కార్యనిర్వాహకులు తిరివీధి ప్రసాద్, తిరివీధి బ్రహ్మయ్య, మారుతీరావు, కాంతారావు, హరిబాబు, మధు, ప్రధాన అర్చకులు బుర్రా శేషాచార్యులు, నాట్యాచార్యులు ఉమామహేశ్వరరావు, నృత్య కళాకారులు, భక్తులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పోలీస్ కానిస్టేబుల్



**మర్రిపాడు, మార్చి13ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ ఎన్ని కల సందర్భంగా సోమవారం మర్రిపాడు మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాల పోలింగ్ కేంద్రానికి తన ఓటు హక్కును వినియోగించు కునేందుకు వచ్చిన ఒక వికలాంగుని నడవలేని పరిస్థితిని గమ నించిన పోలీస్ కానిస్టేబుల్ తమ రెండు చేతులతో పైకి ఎత్తుకొని పోలింగ్ బూత్‌లోకి తీసుకెళ్ళి ఓటువేయించి తిరిగి తన త్రీ వీలర్ మోటార్‌సైకిల్‌పై ఎక్కించడం జరిగింది. వికలాంగునికి వేయడానికి సహకరించిన పోలీస్‌కు సెల్యూట్ చేద్దాంఅంటూ పలు వురు నెటిజన్లు అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యేలు



**వింజమూరు, మార్చి13ప్రభాతవార్త:** వింజమూరు బాలుర ఉన్నతపాఠశాలలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు, కంభం విజయరామిరెడ్డిలు పరిశీలించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలిస్తూ వింజమూరుకు వచ్చి తెదేపా నేతలతో టిడిపి బలపరచిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు.పోలింగ్ సరళిని పరిశీలించారు .ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో తెలుగు దేశంపార్టీ బలపరచిన అభ్యర్థులకు అనూహ్య స్పందన కన్పిస్తుందన్నారు. టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలుపు సునాయాశమవుతుందనా న్నరు. టిడిపి పై ప్రజలకు ఉన్న అభిమానాన్ని ఈ ఎన్నికలు రుజువు చేస్తాయన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, ఉదయగిరి మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ దంతులూరి వెంకటేశ్వరరావ్, మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు షేక్ ఖాజావలి, యువ నాయకులు కోడూరు నాగిరెడ్డి, గురజాల వాసునాయుడు , ఆరికొండ శ్రీనివాసులు . మహబూబ్‌బాషా, పాములపాటి మాల్యాద్రి, శ్రీనివాసులునాయుడు, జి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే



**వింజమూరు,మార్చి13ప్రభాతవార్త:** వింజమూరులో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని ఎమ్మెల్యే మేకపాటిచంద్రశేఖర్‌రెడ్డి పరిశీలించారు. పోలింగ్‌లో ఓటర్లు చురుగ్గా పాల్గొన్న వైనం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వైసిపి అభ్యర్థుల విజయం కొరకు పనిచేసిన వైసిపి నేతలు, కార్యకర్తలను అభినందించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతకుమారి, మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, ఉదయగిరి నియోజకవర్గ సోషల్ మీడియా ప్రతినిధి అంకినపల్లి నర్సింహారెడ్డి, మండల సోషల్‌మీడియా ప్రతినిధి లెక్కల సుధాకర్‌రెడ్డి, నాయకులు బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, బండి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుపై ప్రశ్నించిన ఎంపీ వేమిరెడ్డి



**హరినాధపురం,మార్చి13,ప్రభాతవార్త** రాష్ట్ర విభజన అనంతరం 2014 లో చట్టప్రకారం ఏపికి రావాల్సిన పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు సంబంధించి కేంద్రప్రభుత్వం ఆదేశించడం వాస్తవమేనా అని రాజసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్రాన్నిప్రశ్నించారు.అదేవిధంగా రాష్ట్రం నుండి విజిఎఫ్ గురించి చట్టం తెలియపరచలేదనే అంశంపై వివరణ ఇవ్వాలని కోరారు.రాష్ట్రప్రభుత్వం విజిఎఫ్ కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా వివరాలు ఇవ్వలేదని ఆ ప్రతిపాదనలకు సంబంధించిన వివరాలను అందజేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం మంజూరు చేసే ప్రతిపాదన వివరాలను వెల్లడించాలని లిఖిత పూర్వకంగా కోరారు.స్పందిచిన కేంద్రమంత్రి రామేశ్వర్‌తేలి 6నెలల్లోగా వీటిఏర్పాటుపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని తెలిపారు.గ్రీన్ ఫీల్డ్ ముగిసముదు శుద్ధి కార్మగారం,పెట్రో కెమికల్‌కాంప్లెక్స్ ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సంబంధిత వివరాలను ఎంపీ వేమిరెడ్డికి తెలియ జేశారు.

## ప్రజలకు ఉపయోగపడే అభ్యర్థిని ఎన్నుకోండి





**హరినాధపురం,మార్చి 13 ,ప్రభాతవార్త** సమర్ధత,సేవాగుణం కలిగిన అభ్యర్థులను ఎమ్మె ల్సీగా ఎన్నుకోవాలని వైసిపి అధికార ప్రతి నిది ,కేంద్ర సహకా రబ్యాంక్ జిల్లా చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి కోరారు.సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఆయన తనకుమారుడు కార్తికేయుడితో కలిసి ఓటు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు పార్టీలకుఅతీతంగా ఎన్నికలు జరుగుతున్నాయని ఈ ఎన్నికల్లో విద్యావంతులకు ఓటు వేయాలని మంచి అభ్యర్థికి ఓటునువేయాలని కోరారు.అర్హత కలిగిన వారు మాత్రమే ఓటు వేసేందుకు అవకాశం ఉంటుందని నిబంధనలకు అనుగుణంగా నెల్లూరులో ఎన్నికల ప్రశాతంగా జరిగాయన్నారు.కాగా తూర్పు రాయలసీమ పట్టుభద్రుల ఎన్నికలునెల్లూరులోని కెవిఆర్ పాఠశాలలో జరుగుతుండడంతో సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ అక్కడికి వచ్చి తనఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి అభ్యర్థులు శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

## కందుకూరులో పోలింగ్ ప్రశాంతం





**కందుకూరు,మార్చి13,ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గంలో శాసనమండలి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.74శాతంపైగా పోలింగ్ నమోదైంది.నియోజవర్గవ్యాప్తంగా జరిగిన ఈ శాసనమండలి ఎన్నికలు ఉత్కంఠభరితంగా సాగాయి.ఉదయం 8గంటలకు ప్రారంభమైన ఎన్నికలు 4గంటల వరకు సాగింది. కందు కూరు పట్టణంలో 4గంటలకు కూడా భారీగాఓటర్ల పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల నిలబడ్డారు .నియోజకవర్గంలో కందుకూరు మండలం,కందుకూరు పట్టణంలో73శాతం పట్టుభద్రుల ఎన్నికలకు నమోదైంది.టీచర్ల స్థానంలో 96.14శాతం మేర ఓటింగ్ జరిగింది.లింగసముద్రం మండలంలో గ్రాడ్యువేషన్ ఎన్నికల్లో 71శాతం,ఉపాధ్యాయుల ఎన్నిక 98శాతం మేర ఓటింగ్ సరలి సాగింది.వలేటివారిపాలెం మండలంలో 74.17,98.2టీచర్ల ఓటింగ్,గుడ్లూరు మండలంలో 74.24శాతం,టీచర్ల పోలింగ్‌లో 98.3శాతం, ఉలవపాడు మండలంలో పట్టుభద్రుల పోలింగ్‌లో 73.7శాతం,ఉపాధాయ పోలింగ్98శాతం మేర నమోదైనట్లు సబ్‌కలెక్టర్ శోభిక అధికారకంగా ప్రకటించారు.కాగా కందుకూరు నియోజకవర్గంలోఎన్నికలు సజావుగా సాగాయి.ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి కందుకూరు పట్టణంలోని 116వ పోలింగ్‌కేంద్రంలో క్యూలో నిలబడి సాధారణ వ్యక్తిగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి తన ఓటును వినియోగించుకున్నారు.రాయలసీమ పట్టుభద్రుల అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ పట్టణంలోని బాలికల ఉన్నతపాఠశాలలోకి వెళ్లి తన ఓటుహక్కును వినియోగించుకున్నారు.నియోజకవర్గంలో అన్ని మండలాల్లో పెద్దఎత్తున వైసిపి,టిడిపి నేతలు తమతమ వారిని పోలింగ్ కేంద్రాల వద్దకు తీసుకుని వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నా రు.మ హిళ లు,ఉద్యోగులు,యువత భారీగా తరలివచ్చారు.ఎటువంటి అంవాచనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు.ప్రశాతంగా ఎన్నికలుముగిసాయి.కందుకూరు డిఎస్పీ శ్రీనివాసరావు,సిఐ వెంకటరావు,తహశీల్దార్ సీతా రామయ్య,మున్సిపల్ కమీషనర్‌మనోహర్ దగ్గరుండి పర్యవేక్షించారు.జిల్లా ఎస్పీ విజయరావు మండలకేంద్రమైన గుడ్లూరు పోలింగ్ కేంద్రాలకు వచ్చి పరిశీలించారు.

## పొలంవివాదంలో కత్తితోదాడి...ముగ్గురికి గాయాలు



**జలదంకి,మార్చి13,ప్రభాతవార్తః** జలదంకి మండలం చోడవరంలో సోమవారం దారుణంచో టు చేసుకుంది.పొలంవివాదం నేపద్యంలోరమే ష్‌రెడ్డి కత్తితో దాడిచేయ డంతో ముగ్గురికి గాయాలైనాయి.బాధితుల కధనం మేరకు గ్రామానికి చెందిన దారుకుమల్లి రమేష్‌రెడ్డి సురే.శ్రీనివాసులరెడ్డి కుటుంబాలమద్య వివాదం నెలకొనివుంది.న్యాయస్తానం పరిధిలోవున్న దీనిపై రమేష్‌రెడ్డి ట్రాక్టర్‌తో పొలంలోకి వెళ్ళాడు.దీనికి శ్రీనివాసులరెడ్డి అ భ్యంతరం తెలిపాడు.దీంతో రెచ్చిపోయిన రమోష్‌రెడ్డి కత్తితో దాడిచేశాడు.దీంతో శ్రీనివాసులరెడ్డితోపాటు ఆయనభార్య లక్ష్మి,కుమారుడు నితీష్ గాయాలపాలైనారు.గాయాలైనవారిని చికిత్సకై కావలి ఏరియావైద్య శాలకు తరలించారు. కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్.ఐ వీరేంద్రబాబు తెలియజేశాడు.

## వైఎస్‌ఆర్‌సిపి మద్ధతుదారుల విజయం ఖాయం

**మర్రిపాడు,మార్చి13ప్రభాతవార్త:** గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్‌ఆర్‌సిపి బలపరచిన పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలు విజయం సాధిస్తారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. మర్రిపాడు మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ పోలింగ్ సరళిని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో వైఎస్‌ఆర్‌సిపికి మద్ధతుదారులకు మెజార్టీ వస్తుందన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయాన్ని చేకూరుస్తాయన్నారు. ఆయన వెంట మర్రిపాడు మండల వైసిపి కన్వీనర్ బొర్రా వెంకటసుబ్బారెడ్డి, జెఇఎస్ కన్వీనర్ ఎస్.మోహన్‌రెడ్డి, మాజీ వైసిపి కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, మాజీ మండలాధ్యక్షుడు కోనంకి శ్రీనివాసులునాయుడు, మండల నాయకులు పాల్గొన్నారు.

## చేజర్లలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు



**చేజర్ల, మార్చి13ప్రభాతవార్త:** చేజర్లలో సోమవారం జరిగిన పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 8గంటలకు ప్రారంభమైన పోలింగ్ 10గంటల వరకు ఓమోస్తరుగా ఓటర్లతో నడిచింది. 10తర్వాత ఓటర్లు బారులు తీరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 63 ఓట్లు ఉండగా 57మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. 88శాతం మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటుహక్కును వినియోగించుకున్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికలకు సంబంధించి 1150మంది ఓటర్లు ఉండగా వారిలో డబుల్ ఎంట్రీలు పోను 1058మంది ఓట్లు ఉండగా 734ఓట్లు పోలయ్యాయి. మొత్తం ఓట్లలో 63శాతం ఓట్లు పోలయ్యాయి. సాయంత్రం 4గంటల వరకు ఓటర్లు క్యూలో బారులు తీరి ఉన్నారు. చంటిబిడ్డల తల్లులు ,వికలాంగులను మాత్రం నేరుగా ఓటు వేయడానికి అనుమతించడంతో ఎలాంటి వివాదాలు లేకుండా ప్రశాంతంగా ఎన్నిక జరిగింది .ఉదయం నుంచి తహసిల్దార్ బొమ్మిశెట్టి శివకృష్ణయ్య , ఎంపిడిఓ ఎన్.విజయలలిత, ఎస్ఐ మరిడినాయుడులు పోలింగ్‌కేంద్రంలో నే ఉండి ఓటర్లకు మంచినీటి వసతిని కల్పించడం తోపాటు ఎలాంటి సమస్యలు రాకుండా పోలింగ్‌ను కొనసాగించారు. సంగం సిఐ రవినాయక్ మధ్యాహ్నం వరకు పోలింగ్ సరళిని పరిశీలించారు. సాయంత్రం ఆత్మకూరు డియస్పీ కోటారెడ్డి పోలింగ్ సరళిని పరిశీలించి ఓటర్లకు , పోలింగ్ సిబ్బందికి చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. మొత్తం మీద చేజర్ల మండలంలో ఎలాంటి తోపులాటలు, తగాదాలు లేకుండా ఎన్నికలు సజావుగా సాగిపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. గతంలో ఎన్నడూ ఇలాంటి ప్రశాంతమైన పరిస్థితిలో ఎన్నికలు జరగకపోవడంతో అధికారులు ఉదయం నుంచి అలర్ట్‌గా ఉంటూ ఎలాంటి సమస్యలు రానీయకుండా ఎన్నికలను జరిపించారు.

## ఎన్నికల సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



**అనంతసాగరం,మార్చి13ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ సభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా ఎన్నికలు పోలింగ్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు రాపూరు వెంకటసుబ్బారెడ్డి, సీనియర్ నాయకుడు ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్‌అక్కలరెడ్డి అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యంఎల్‌సి ఎన్నికల్లో హాట్రిక్ సాధించబోతున్నాం



**కలిగిరి,మార్చి13, ప్రభాతవార్త;** యంఎల్‌సి, పట్టబద్రులు ఎన్నికల్లో నూటికి నూరుశాతం విజయం సాదించబోతున్నామని ఉదయగిరి శాసన సబ్యులు మేకపాటిచంద్రశేఖర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.సోమవారం జరిగిన తూర్పురాయల సీమ యంఎల్‌సి పట్టబద్రుల ఎన్నికల సరిళిన యంఎల్‌ఏ పరిశీలించారు. ఇదేక్రమంలో కలిగిరిలో జరుగుతున్న ఎన్నికల సరళిని పరిశీలించిన పిదప అక్కిడి వైసిపి నాయకులతో మంతనాలు జరిపారు. ఎన్నికలఓటింగ్ పరిస్తితిపై అక్కడి నాయకులతో వివరాలు సేకరించారు. అనంతరం విలేఖర్లతో మాట్లాడుతూ తూర్పు రాయల సీమ యంఎల్‌సి టీచర్ పట్టబద్రుల ఎన్నికలు నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయన్నారు. ఎక్కడచూసినా వైసిపి నిలిపిన అబ్యర్దులకే ఎక్కువగా ఓట్లు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. కాకపోతే కొంతమంది టీచర్లుమాత్రం మన అబ్యర్దికి ఓట్లు వేయలేదనే వార్తలు వస్తున్నాయని ఏది ఏమైనా వైసిపి భలపరచిన అబ్యర్దుల గెలుపు ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతకుమారికలిగిరి జడ్పీటీసి పాలూరి మాల్యాద్రిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కాటం రవీంద్రారెడ్డి,వెంకట సుబ్బానాయుడు, దగుమాటి ఆదిశేషారెడ్డి, బొల్లినేనివెంకట సత్యం ,బండారు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు



**ఆత్మకూరు, మార్చి13ప్రభాతవార్త:** గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ సోమవారం ప్రశాంత వాతావరణంలో జరిగింది. ఆత్మకూరు పట్టణ, రూరల్ ప్రాంతాలకు సంబంధించి గ్రాడ్యుయేట్ ఓట్లు 2902 ఉండగా 1936ఓట్లు పోలయ్యాయి. 66.71శాతం నమోదైంది. టీచర్స్ ఓటర్లు 312 ఉండగా 286ఓట్లు పోలయ్యాయి. 91.66శాతం నమోదైంది. ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఆత్మకూరు డియస్పీ కోటారెడ్డి సారధ్యంలో బందోబస్తు నిర్వహించారు . ఆత్మకూరు పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని పరిశీలించేందుకు ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పోలింగ్‌కేంద్రానికి వచ్చి స్థానిక నాయకులతో పోలింగ్ సరళికి సంబంధించివివరాలను తెలుసుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



**కావలి, మార్చి 13 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కు మార్‌రెడ్డి సోమవారం కావలి జిల్లా పరిషత్ పాఠశాలలోని ఎమ్మెల్సీ పట్టభద్రుల పోలింగ్ బూత్‌లో ఓటు వేశారు. పోలింగ్ బూత్ బయటకు వచ్చి ఓటు వినియోగించుకున్నట్లు ఆయన అందరికి చూపించారు. పోలింగ్ బూత్‌లోకి ఓటు వేసేందుకు ఎమ్మెల్యే రావడంతో సిబ్బంది సహకరించారు.

## టిడిపి క్యాడర్‌కు సర్దిచెప్పకపోతే రావణకాష్టమే



**కావలి, మార్చి 13 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద సోమవారం సా యంత్రం వైసిపి, టిడిపి నాయకుల్లో ఘర్షణ వాతావరణం తారాస్థాయికి చేరిందని తాను పెద్ద మనిషిగా వ్యవహరించి క్యాడర్‌కు సరిచెప్పి శాంతి యుతంగా వ్యవహరించకపోతే రావణకాష్టంగా మారేదని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. మీడియా తో ఆయన మాట్లాడారు. వైసిపి నేతల బెదిరిం పులకు బెదిరే రోజులు పోయాయన్నారు. ఇకనైనా బుద్ధిగా వ్యవహరించకపోతే ఎమ్మెల్యే ఇబ్బందులు పడతారని మాలేపాటి హెచ్చరికలు చేశారు. పోలింగ్ కేంద్రం వద్దకు ఎమ్మెల్యే పెద్దమనిషిగా రావాలని క్యాడర్‌ను ఉసిగొల్పి జై జగన్ నినాదాలు చేయించడం ఎంతవరకు సమంజసమన్నారు. వారి చర్యలను ప్రతిఘటిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు జై తెలుగుదేశం అంటూ నినాదాలతో హోరెత్తించారన్నారు. కావలి నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ తగ్గేదేలేదని మాలేపాటి సవాల్ విసిరారు.